

# మరో పాట

**నాగరాజు నడిచినడిచి అలిసిపోయాడు. ఇప్పటివరకు నడిచింది ఒక ఎత్తు, ఇప్పుడు రోడ్డు దాటడం మరో ఎత్తు. రోడ్డు రాక్షసంగా ఉంది. నిర్దయ కట్టలు తెగినట్టు ప్రవహిస్తోంది. పంజగుట్టలో రోడ్డు దాటడం ఎంత కష్టమో తెలుస్తూనే ఉంది. మరో అరగంటలో జూబ్లీహిల్స్‌లో ఉండాలి.**

'లలల లలాలా'... తను కట్టిన ట్యూన్‌కు తనే పాట విన్పించాలి. పాట కట్టడం కంటే పాడి విన్పించడం కష్టం. చెవుల్లో సీసం వేసుకున్నట్టుండే ఆ చెక్క మొహం నిర్మాతకు పాట విన్పించాలి. వాడి దగ్గర ఒకటే వాసన. డబ్బు వాసన. మెదడు చీల్చుకు తింటున్న వాసన. ట్రైంకి వెళ్ళకపోతే హార్మోనియం పెట్టె తగిలించుకుని మరో కవి రెడీ అవుతాడు. ఇన్‌సెక్యూరిటీ. నిర్మాత నుంచి లైటు బోయ్ వరకు దర్శకుడి దగ్గర నుంచి పాటలు రాసే చిన్న టెక్నీషియన్ వరకు అంతా ఇన్ సెక్యూరిటీ. గ్లోబలైజేషన్. పోటీ... మంచిదే. ఎవరికీ పీఠాలు ఏర్పడవ్. పరుగెత్తిన వాడికి పరుగెత్తినంత. వ్యక్తి ఆరాధన పోవాలి. వస్తువు క్వాలిటీకే ప్రాధాన్యముండాలి. అంతా బాగానే ఉంది. ఈ పోటీవల్ల డబ్బు న్నవాడికి నాణ్యమైన వస్తువు దొరుకుతుంది. స్కిల్ ఉన్నవాడికి పని దొరుకుతుంది. స్కిల్ లేనివాడు ఏమైపోవాలి. ఈ దేశంలో చెట్టూ పుట్టను నమ్ముకున్నవాళ్ళు ఎందులో దూకి చావాలి?

రోడ్డుకు అడ్డంగా ఒక అడుగు కూడా ముందుకు వేయలేకపోతున్నాడు.

ఒక అడుగు వేద్దామంటే సైకిల్ వాడు దూసుకొచ్చాడు. పోనీలే, పాపం సైకిల్ వాడు, పెట్రోలు కొనలేనివాడు, పెద్దమాటలు చెప్పలేనివాడు, అయినా ఇంత పొగరా?

కానీ ఆమాత్రం దమ్ము లేకపోతే కాళ్ళని పిండిచేసుకుని సైకిల్ ఎలా తొక్కగలడు? ఈ ట్రాఫిక్‌లో ఎలా ముందు కెళ్ళగలడు? ఇక్కడ అమాయకపు చీమకైనా అర్ధగజం తూణీరం ఉండాల్సిందే. ఇక్కడ పాలబుగ్గల పసివాడికైనా పదునైన గొంతు ఉండాల్సిందే.

'లలల లలాలా' పాడి విన్పించాల్సిన పాట కడుపులో తెములుతోంది.

ఇప్పుడు సినిమా కవులకు ఎంత కష్టమొచ్చింది. పాట రాయడమేగాక వేళ్ళతో టేబుల్ మీద దరువేస్తూ పాడి విన్పించాలి. ఆనాడు ఆత్రేయ రాసి ప్రేక్షకులను, రాయకుండా నిర్మాతలను ఏడిపించేవాడట. ఇప్పుడు రాసినా రాయకపోయినా ఏడుపు తప్పేటట్టులేదు. సాతిక రూపాయలకు కూడా పాటరాయాల్సిన పాడుకాలం వచ్చేట్టుంది. 'గుడిగంటలు మోగినవేళ మది తొందర పెడుతోంది' దూరంగా ఎక్కడినుంచో ఒక సూపర్ హిట్ పాట. ఒక్కపాట హిట్ అయితే చాలు సెటిల్ అయిపోవచ్చు అనుకున్నాడు గతంలో. ఇప్పుడా పరిస్థితి లేదు. తామరతంపరగా కవులు. తుమ్మెద మందల్లా పాటలు. పోటీపోటీ... పోటాపోటీ.

రోడ్డుకు అడ్డంగా మరో అడుగు వేశాడు. అంతే... స్కూటరు వాడు తన స్థలం ఎవడో ఆక్రమించేసినట్టు ఉక్రోషంగా చూస్తూ స్పీడు పెంచుకుని దూసుకెళ్ళాడు. అమెరికాలో రోడ్డుమీద నడిచి వెళ్ళేవాడికి ఎంతో ప్రయారిటీ ఇస్తారట. మనకి అమెరికన్ డాలర్లు కావాలి కానీ వాళ్ళలో ఉండే ఆ కొన్ని మంచిలక్షణాలు అవసరంలేదు.

నాగరాజుకు ఆ రోడ్డు దాటగలనన్న నమ్మకం సడలిపోతున్నది. ఒక అడుగు ముందుకేస్తే రెండడుగులు వెనక్కి వేయాల్సిన పరిస్థితి. కార్లు, టూవీలర్లు, బస్సులు, లారీలు, ఆటోలు, సైకిళ్ళు, తోపుడుబళ్ళు. ఒకదానికి ఒరుసుకుంటూ ఒకటి. ఒకదానిని బెదిరిస్తూ మరొకటి. నిర్దాక్షిణ్య నగరంలో రోడ్డు ఒక రణభూమి. రోజూ అనేకచోట్ల రక్తతర్పణం. రోడ్డు మీద ఎర్రటి రక్తం చూసినప్పుడు ప్రతి ఒక్కడూ వేదాంతి అయిపోతాడు. కానీ బండి స్టార్ట్ చేసిన మరుక్షణం మరమనిషి అయిపోతాడు.

ఇప్పుడిప్పుడే ముదురుతున్న ఎండాకాలం. దాహంతో నాలుక పిడచగట్టిపోతోంది. పడవలాంటి కారు. ఏ ఎన్నారైదో అయి ఉంటుంది. అమెరికన్ దర్జా కన్పి స్తున్నది. దానిపక్కనే డొక్కు ప్రభుత్వ వాహనం అంబాసిడర్. అందులో ఒక ఐఎఎస్ ఆఫీసరు. ఇదో కలోనియల్ హాం గోవర్, బ్రిటీషువాడి గత వైభవ చిహ్నం. లైసెన్స్ రాజ్ పోయాక దిష్టిబొమ్మల్లా వీళ్ళు. జన్మజన్మలకూ ఐఎఎస్సే అవ్వాలనుకునేవాళ్ళుగా- ఇప్పుడే

బి. శాంతారామ్

మైందిరా? ఈ చెరుకులో తీపిలేదు. ఈ చెరువులో నీళ్ళు లేవు. అంతేనా?

రోడ్డుమీద పుచ్చుకాయల్లా దొర్లుకుంటూ పోతున్న జనం. ఎలాగైతేనేం రోడ్డు మధ్యలోకి వచ్చాడు. ఒకడు బైకును గాలిలో నడుపుకుంటూ వస్తున్నాడు. అంత స్పీడెందుకురా... ఆ సిగ్నల్ దగ్గర ఎటూ ఆగి చస్తావుగా. సందేహంలేదు... వీడు త్వరలో అమెరికా వెళ్తున్నాడు. అప్పుడే వీడి కళ్ళల్లో డాలర్ల శుక్లాలు మొలుచుకొస్తున్నాయి. అమెరికన్ డాలర్లు... తెలుగు వధువు... లక్షల కట్నం...

'లలల లలాలా' ట్యూన్‌లోకి అక్షరాలు రావట్లేదు. అన్నీ వాహనాలే. డీజిల్, కిరసనాయిల్ పొగలు, దుర్భరమైన హారన్లు. కారుల్లోని టేపు రికార్డర్లలో నుంచి మానసిక వికారాలను రెచ్చగొట్టే పాటలు, చెరచబడిన సంగీతం. తండ్రి ఇంజనీరింగ్ చదివిస్తానంటే ససేమిరా అన్నావెందుకురా నాగరాజూ అని తనను తాసు తిట్టుకోవాలన్పించింది. కానీ అహం అడ్డు వచ్చింది. ఈ గ్లోబల్ విలేజిలో బతకడాన్ని ఒక సవాలుగా తీసుకోవాలన్పించింది. ఇది సంధికాలం. దీనిని అర్థం చేసుకోడానికి ఒక్క నిముషం కూడా వేస్ట్ చేసుకోకూడదు. ఆలోచిస్తూ కూచుంటే ఆ నిముషంపాటు వెనుకబడి పోయినట్టే. దూకడమే. ఈదడమే. ఇన్ సెక్యూరిటీ... ఇన్ సెక్యూరిటీ అది ఉంటే నేగానీ నీళ్ళలో కాళ్ళు వేగంగా కొట్టుకోవు.

జనం... జనం చీమలబారుల్లా ఏనుగుల మందల్లా కోళ్లఫారాల్లా చేపల చెరువుల్లా. ఈ జన్మలో రోడ్డు దాటలేనన్పించింది నాగరాజుకి.

ఇంతలో ఒక జెండా కారులో ఒక ఫెమిలియర్ ఫేసు. రోజూ సాయంత్రం రంగస్థలం ఎక్కే ఫేసు. ఉపన్యాసాలివ్వడం, ఎడాపెడా పొగిడేయడం ఒక ఎమర్జింగ్ ప్రొఫెషన్. అందుకే వీడి శిష్యుల్లాంటి వాళ్ళు చాలామంది తయారవుతున్నారు. ఇక్కడ కూడా పోటీయే. చెత్తలోనూ పోటీ ఉండాల్సిందే. పాత చెత్త కంటే కొత్త చెత్త నయంకదా ఎప్పుడైనా. 'లలల లలాలా' మిడిల్ క్లాస్ తల్లిదండ్రుల షష్ఠిపూర్తి నాడు హీరో అతని చెల్లి, తమ్ముడు వాళ్ళని కీర్తిస్తూ పాటపాడతారంట. అది తను రాయాలి. తల్లిదండ్రులను ఎవడైనా కీర్తి స్తున్నాడా? అసలు కీర్తించాల్సిన పని ఉందా? నిజజీవితంలో జరగనిది చూపి స్తేనే ఈ జనాలకి ఆరోగ్యం, నిర్మాతలకి సౌభాగ్యం.

అయినా సినిమా ఫీల్డులో బతకాలనుకుంటున్న తనకు ఇంత వినయరాహిత్యం ఉండకూడదు. ఈ ఫీల్డులో కొందరికే వెన్నెముకలు ధ్వజస్థంభాల్లా ఉంటాయి.

మిగతావారికి అసలు వెన్నెముకలే ఉండకూడదు. హమ్మయ్య దాటవలసిన రోడ్డు ఇంకా పాతిక... పాతిక శాతం మాత్రమే ఉంది. ఇంతలో తన చెయ్యిని ఎవరో పట్టుకున్నారు. రోడ్డు దాటేటప్పుడు ఇటువంటివి మామూలే. ఒకరికొకరు సపోర్టు. అతనిది నడివయసు. గ్యారంటీగా ఎన్జీవో అయి ఉంటాడు. ఇక మీదట కొత్తగా గవర్నమెంటు ఉద్యోగాలు ఉండవు కాబట్టి వాళ్ళ వంశవృక్షంలో ఇతనే ఆఖరి గవర్నమెంటు ఉద్యోగి అవుతాడు. అంటే ఇతను చరిత్ర పురుషుడే. వాళ్ళ కుటుంబానికి సంబంధించినంత వరకు చరిత్రలో మిగిలిపోతాడు. ఇంతలో ఒక సుందరాంగి కారును వేగంగా నడుపుకుంటూ వస్తోంది. వీళ్ళిద్దరినీ రోడ్డు దాటనివ్వకూడదన్నట్టు మరింత వేగం పెంచింది. పైగా మొబైల్ ఫోనులో మాటలు. అవతలివాడు ప్రియుడే అయి ఉంటాడు. లేకపోతే ఆ ఫోన్‌ను చెవికి అంతగా హత్తుకుంటుందా? ఆ కారు ఇంకో నాలుగడుగుల దూరంలో ఉంది. ఇంతలో పక్కగా ఆటో అడ్డం వచ్చింది. అయిపోయింది, అంతా అయిపోయింది. తను, ఆ ఎన్జీవో నడిరోడ్డుమీద చచ్చి పేపరుకు ఎక్కాల్సిందే.

** ** **

